# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 05 | సంచిక : 021
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
డిసెంబర్ 26, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ఘనంగా దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

హాజరైన ఐజేయూ, టీయూడబ్ల్యూజే నాయకులు

2లో..



వివరాలు2లో..

# కమ్యూనిజమే.. ప్రత్యామ్నాయం

వరంగల్ నగరంలో కమ్యూనిస్టులు కదం తొక్కారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత వార్షికోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీతో ఓరుగల్లు నగరం ఎరుపెక్కింది. ఎర్ర చొక్కాలు, చీరలు ధరించిన వందలాదిమంది మహిళ, పురుష కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందంటూ నినదించారు. ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని, ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుంచి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. నేటి రాజకీయాల్లో కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. ప్రపంచ యువత ఎర్రజెండావైపే చూస్తోందన్నారు. ఆట, పాటలతో సాగిన ఈ ర్యాలీ ఆద్యంతం అందరినీ ఆకట్టుకుంది.

- వరంగల్ వాయిస్, కాశీబుగ్గ

CENTENARY OF STRUGGLES & SACRIFICES

- పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది
- ఎర్రజెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- ఘనంగా సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలు
- వరంగల్ నగరంలో భారీ ర్యాలీ
- పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



## ఘనంగా వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను హనుమకొండ వాస్తవ్యులు సంఘ వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో వారి స్వగృహంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, పిల్లి సాంబశివరావు, డాక్టర్ మార్క విజయ్, తోట వెంకన్న, రేవూరి రణధీర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, పంజాల జ్ఞానేశ్వర్, దబ్బట రమేశ్, కీర్తి జయంత్, జంట దేవేందర్ రెడ్డి,,ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ




WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, డిసెంబర్ 26, 2025

# కమ్యూనిజమే.. ప్రత్యామ్నాయం



- పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది
- ఎర్రజెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- ఘనంగా సీపీఐ వందేళ్ల ఆవిర్భావ వేడుకలు
- వరంగల్ నగరంలో భారీ ర్యాలీ
- పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపు ప్రపంచ యువత చూస్తోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శత వార్షికోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ భాష్మియా అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచంలో దోపిడీ నుంచి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్నారని తెలిపారు. సీపీఐ ఆవిర్భవించి నేటితో (డిసెంబర్ 26) నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంద సంవత్సరాలు పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది. సీపీఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మంది ప్రజలతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు జిల్లా నుంచి వేలాది మంది తరలి రావాలని పిలుపునిచ్చారు.

## సీపీఐ కీలక పాత్ర..

జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సీపీఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర ఆ పార్టీదని గుర్తు చేవారు. దున్నిన వాడికే భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలంటూ పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సీపీఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు.

## కదం తొక్కిన ఎర్ర దండు..

వరంగల్ నగరంలో జరిగిన సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు ర్యాలీలో మహిళలు, పురుషులు ఎర్ర చీరలు, చొక్కాలు ధరించి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీతో ఓరుగల్లు ఎరుపెక్కింది. ఎటు చూసిన ఎరుపురంగు జనమే కనిపించారు. ఆట, పాటలతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుండె బద్రి, అక్కపెల్లి రమేష్, తోట చంద్రకళ, బుస్స రవీందర్, కందిక చెన్నకేశవులు, సంఘీ ఏలేందర్, అయితే యాకయ్య, వీరగోని శంకరయ్య, జిల్లా సమితి సభ్యులు ల్యాదల శరత్, ఓర్సు రాజు, తాళ్లపల్లి జాన్ పాల్, సుంకరి భవాని, జన్ను రవి, పరికరాల రమేష్, యాకాబ్రూ చారి, మియాపురం గోవర్ధన చారి, పార్థసారథి, మస్క సుధీర్, చిట్యాల సువర్ణ, ఆరెల్లి రవి, ఆరెల్లి ప్రభాకర్, నల్లతీగల కుమార్, విజయలక్ష్మి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో..

దేశ సమగ్రత కోసం ఉద్యమిస్తున్నదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సీపీఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి, ఎన్. అశోక్ స్టాలిన్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, నాయకులు మాలోతు శంకర్ నాయక్, కండె నర్సయ్య, యాళ్ల సంజయ్, గుంటి రాజేందర్, కొట్టె వెంకటేష్, లక్ష్మి, గిన్నారపు రోహిత్, రాము తదితరులు పాల్గొన్నారు.











# మాస్ లైన్ పార్టీ జెండాల ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, ఖిలావరంగల్ :** సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ చమన్ సెంటర్, హనుమకొండ బస్టాండ్ సెంటర్ లో శుక్రవారం మాస్ లైన్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) వరంగల్ డివిజన్ నాయకులు మైదం పాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాస్ లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు మాట్లాడుతూ దేశంలో శ్రామిక, పీడిత వర్గాల విముక్తి కోసం, సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందన్నారు. నూరేళ్ల కమ్యూనిస్టు చరిత్ర ఎన్నో వీరోచిత పోరాటాలతో, అలుపెరగని సైద్ధాంతిక పోరాటాలతో నిండి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు సంగినేని సతీష్, సాబిరీకాని మోహన్, సాగర్, రాష్ట్ర నాయకులు బి.అజయ్, మంద రమేష్, పి.రాజు, గడ్డం మురళి, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జీఓతో నష్టం జరగదు

- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయన్నారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కొరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభుత్వం మాదిరిగా వివక్ష చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జీఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కల్యాణలక్ష్మీ ఆడబిడ్డలకు వరం

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, గణపురం :** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ఆలస్యం లేకుండా వెంటవెంటనే నిధులిస్తూ ఆడపిల్లల తల్లిదండ్రులకు రేవంత్ సర్కార్ మేలు చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సర్పంచ్ కట్కూరి రాధిక-శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం 75 మంది కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.75,08700 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక లోటు ఉన్నా పేదవాళ్లను ఉద్దరించే వివిధ సంక్షేమ పథకాలకు నిధులు ఆపకుండా వెంటవెంటనే అందిస్తూ సర్కార్ ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఒక్క నిముషం కూడా వృథా చేయకుండా ఐదేళ్లు ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. తహసీల్దార్ ఎం. సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ మండలంలోని ఏడు ఉమ్మడి గ్రామ పంచాయతీలైన బుద్ధారం గ్రామానికి చెందిన ఆరుగురికి చెల్పూర్ 12, ధర్మారావు పేట 17, గణపురం 23, మైలారం 10, కొండాపురానికి చెందిన ఏడుగురికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. కాగా, ఎమ్మెల్యే జీఎస్సాఆర్ సంబంధిత గ్రామ సర్పంచులను కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్. భాస్కర్, ఆర్ఐ దేవేందర్, హరీష్, కార్యదర్శి విజేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ జడ్పీటీసీ ఎం.రాజయ్య, మాజీ ఎంపీపీ వి.నారాయణ, వి. అశోక్, ఎం. మల్లికార్జున్, డి.దుర్గయ్య, గాంధీనగర్, చెల్పూర్ సర్పంచులు ఐ.శ్రీను, కె.రంజిత, బుద్ధారం సర్పంచ్ శ్రీలత, వార్డు మెంబర్ లక్ష్మి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో రాష్ట్ర స్థాయి క్రీడా కోలాహలం నెలకొననుంది. మండలంలోని అన్నారం పల్లవి మోడల్ స్కూల్ వేదికగా 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు వివరాలను వెల్లడించారు. ఈ నెల 30న ప్రారంభం కానున్న ఈ పోటీలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించనున్నారు. అన్నారం పల్లవి మోడల్ స్కూల్ వేదికగా డిసెంబర్ 30 నుంచి జనవరి 1, 2026 వరకు మూడు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల నుంచి ఎంపికైన అత్యుత్తమ జట్లు ఈ పోటీల్లో తలపడనున్నాయి. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి, వారిలోని నైపుణ్యాలను వెలికితీయడమే కాకుండా.. రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడకు ప్రాచుర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# నట్టల నివారణ శిబిరం



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను యాదవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత యాదవ్ కోరారు. శుక్రవారం హసన్‌పర్తి మండలంలోని భీమారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఉచిత నట్టల నివారణ శిబిరాన్ని' ఆమె స్వయంగా గొర్రెలకు మందు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, చాలా కాలం తర్వాత ప్రభుత్వం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిందని, గొర్రె కాపరులు తమ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. డాక్టర్ మాళవిక హసన్‌పర్తి పశువైద్యాధికారి డాక్టర్ మాళవిక మాట్లాడుతూ హసన్‌పర్తి పశువైద్యశాల పరిధిలోని గ్రామాల్లో ఏడు రోజుల పాటు ఈ ప్రత్యేక శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ప్రత్యేక బృందాల ద్వారా సుమారు 15 వేల గొర్రెలు, మేకలకు ఉచితంగా మందులు తాగిస్తున్నట్లు వెల్లడించారు. గొర్రె కాపరులు ప్రతి 3 నెలలకు ఒకసారి నట్టల మందు వేయించాలని, అనంతరం బలవర్ధకమైన లివర్ టానిక్‌లు ఇప్పించాలని సూచించారు. సీజన్ల వారీగా వచ్చే వ్యాధులకు టీకాలు వేయించుకోవడంతో పాటు గొర్రెల పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతగట్టు పశుసంపద అధికారి బింగి సురేష్, జీవీవో శారద, గొర్రె కాపర్ల సంఘం అధ్యక్షులు చింతల రమేష్, శేఖర్, బిక్షపతి, రాహుల్ మరియు పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొన్నారు.

# 'ఓసీల సింహగర్జన' పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, దామెర :** వచ్చే ఏడాది జనవరి 11న హనుమకొండలో నిర్వహించనున్న 'ఓసీల సింహగర్జన' భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దామెర మండలంలోని ఎస్ఎస్ ఆర్ హోటల్ లో ఏర్పాటుల చేసిన సమావేశంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఓసీల న్యాయమైన హక్కుల సాధన కోసం, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ సింహగర్జన సభను తలపెట్టినట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఓసీ సామాజిక వర్గాల ప్రజలు, నాయకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్ రెడ్డి, దామెర మండల అధ్యక్షుడు కేతిపెల్లి శ్రీధర్ రెడ్డిలతో పాటు జిల్లా నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, మన్నెం ఇంద్రారెడ్డి, పుల్యాల రఘుపతిరెడ్డి, దామసాని ప్రవీణ్ రెడ్డి, గోగుల రాంచందర్ రెడ్డి, లక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ రెడ్డి నరసింహారెడ్డి, గంకిడి సాంబరెడ్డి, ఎన్ రెడ్డి కొమురారెడ్డి, లక్కిడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవ విలువలతో జీవించడమే నిజమైన క్రిస్మస్ సందేశం

ఫాదర్ అల్లం ఇన్నారెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మానవ విలువలతో కూడిన జీవితాన్ని గడపడమే క్రిస్మస్ పండుగ ఇచ్చే అసలైన సందేశమని దివ్య బాల యేసు దేవాలయ ఫాదర్ అల్లం ఇన్నారెడ్డి పేర్కొన్నారు. శాయంపేట మండల కేంద్ర పరిధిలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో గల దివ్య బాల యేసు దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నారెడ్డి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఆత్మస్వరూపుడైన దేవుడు మానవజాతి రక్షణ కోసం శరీరధారిగా భూమిపైకి ఏతెంచిన రోజే క్రిస్మస్ అని వివరించారు. దేవుని దూతలు ప్రకటించిన శుభవార్తతో మానవాళికి కొత్త ఆశలు చిగురించాయని, దేవుడు మానవులతో మమేకమైన ఈ రోజు సర్వమానవాళికి అత్యంత శుభదినమని కొనియాడారు. చర్చిలో భక్తులందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామస్తులు, భక్తులకు స్వీట్లు పంపిణీ చేసి క్రిస్మస్ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ జన్ను ఫ్రాన్సిస్, సిస్టర్స్, ఉపదేశి మల్లయ్య, సంఘ పెద్దలు, యువతీ యువకులు, క్రైస్తవ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# 'ఓసీ సింహ గర్జన'ను విజయవంతం చేయండి

జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** అగ్రవర్ణాల్లోని పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి, వారి హక్కుల సాధనే ధ్యేయంగా జనవరి 11న హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న 'ఓసీ సింహ గర్జన'ను విజయవంతం చేయాలని ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. హసన్‌పర్తిలోని బాలాజీ గార్డెన్స్‌లో వీసం సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి ఓసీల ప్రధాన డిమాండ్లను వివరించారు. జాతీయ స్థాయితో పాటు రాష్ట్రంలో కూడా ఓసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కాల పరిమితిని 5 ఏళ్లకు పెంచాలి. విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల వయోపరిమితిని పెంచాలి. టెట్ రాత పరీక్షలో అర్హత మార్కులను 90 నుండి 70 మార్కులకు తగ్గించాలి. నిలిచిపోయిన ఈడబ్ల్యూఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలు తరలిరావాలి ఈ సభకు రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కమ్మ, వెలమ సామాజిక వర్గాల వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అగ్రకుల పేదల గొంతుకను వినిపించాలని కోరారు. ఓసీలకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, సితంపేట సర్పంచ్ మేక రమ్య భగవాన్ రెడ్డి, కేశవపూర్ సర్పంచ్ మోత్కుపల్లి శ్రీకాంత్ రెడ్డి మరియు వివిధ ఓసీ కులాల ప్రతినిధులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

# 27న జర్నలిస్టుల 'చలో కలెక్టరేట్'

జీవో నంబర్ 252ను రద్దు చేయాలని డిమాండ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జర్నలిస్టు అక్రిడిటేషన్ జీవో నంబర్ 252కు వ్యతిరేకంగా జర్నలిస్టు లోకం పోరుబాట పట్టింది. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ఉన్న జీవో 252ను తక్షణమే సవరించాలి లేదా నిలిపివేయాలి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ వివక్ష లేకుండా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం గౌరవ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. "జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటంలో జిల్లాలోని జర్నలిస్టులందరూ రాజకీయాలకు అతీతంగా, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి. మన ఐక్యతను చాటడం ద్వారానే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాగలం." అని జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని బోడ్రాయితండా సర్పంచ్ తేజావత్ సంపూర్ణ దేవనాయక్ సూచించారు. శుక్రవారం డోర్నకల్ మండలం బోడ్రాయితండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి, కాంటా ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మద్దతు ధర రూ.2,320 (సాధారణ రకం), రూ.2,389 (గ్రేడ్–ఏ) నిర్ణయించిందని తెలిపారు. ముఖ్యంగా సన్న రకం వడ్లకు క్వింటాకు అదనంగా రూ.500 బోనస్‌ను ప్రభుత్వం చెల్లిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని ఆమె పేర్కొన్నారు. ధాన్యాన్ని నిబంధనల ప్రకారం ఎండబెట్టి, నాణ్యతా ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జమ్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తేజావత్ వెంకన్న నాయక్, పార్టీ నాయకులు తేజావత్ బాసు, శివాజీ, బాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కాలువలకు నీటి విడుదల

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయుల తవ్వించిన భారీ చెరువు గణప సముద్రం నుంచి కాలువలకు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు యాసంగి పంటలకు సాగు నీటిని విడుదల చేశారు. 769 ఎకరాల లీగల్ ఆయకట్టు గల ఊటు కాలువ, 300 ఎకరాలు గల కోట కాలువ, 404 ఎకరాలు గల పైడి కాలువలకు నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాధిక–శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎం.దేవేందర్, మాజీ ఎంపీపీ వి. నారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 27 నుంచి రాష్ట్ర స్థాయి జూడో పోటీలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్ర స్థాయి జూనియర్ జూడో పోటీలు నిర్వహించనున్నట్లు తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షులు భైరబోయిన కైలాష్ యాదవ్ తెలిపారు. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ వద్ద గల కెమిస్ట్ భవన్ ఈ క్రీడలకు వేదిక కానుంది. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పోటీల వివరాలను వెల్లడించారు. అర్హతలు, నిబంధనల ప్రకారం 2006 నుంచి 2011 మధ్య జన్మించిన బాలబాలికలు ఈ జూనియర్ విభాగం పోటీలకు అర్హులు, క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలి. బరువు విభాగాలు బాలురు: –55, –60, –66, –73, –81, –90, –100, +100 కేజీలు, బాలికలు: –44, –48, –52, –57, –63, –70, –78, +78 కేజీలుగా నిర్ణయించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులందరికీ ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లతో పాటు ప్రత్యేక పురస్కారాలు అందించనున్నారు. ప్రతిభ కనబరిచిన బాలురకు 'ప్రతాపరుద్ర అవార్డు', ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన బాలికలకు 'రాణి రుద్రమదేవి అవార్డు' ప్రదానం చేయనున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జనవరి 23 నుంచి 26 వరకు కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో జరగనున్న జాతీయ స్థాయి జూడో పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని కైలాష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, క్రీడా మండలి అధికారి బి.అనిల్, హ్యాండ్‌బాల్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్, సోమరాజు, సంతోష్ కుమార్, కోచ్ లింగమూర్తి, రామకృష్ణ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా.. అధైర్యపడొద్దు

**• మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్ వాయిస్, దామెర :** పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండలంలోని దుర్గంపేట, ఊరుగొండ, పసరగొండ, ల్యాదేళ్ళ, వెంకటాపుర్, కొగిల్వాయి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇటీవలే ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన బీఆర్ఎస్ మద్దతుదారులు, వార్డు అభ్యర్థులను ఆయన వ్యక్తిగతంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, ఫలితాలకు కుంగిపోకుండా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. "ఎన్నికల్లో ఓటమి చెందినంత మాత్రాన ప్రజల పట్ల ఉన్న బాధ్యత తగ్గిపోదు. అంకితభావంతో పనిచేసే కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ గౌరవిస్తుంది" అని వారికి ధైర్యం చెప్పారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ఫలితాలపై ఆత్మపరిశీలన చేసుకుని, లోపాలను సరిదిద్దుకుంటూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో ఘన విజయాలు సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాము, మాజీ జడ్పీటీసీ జాకీర్, సత్యనారాయణ రెడ్డి, మల్లయ్య, కృష్ణమూర్తి, విద్యాసాగర్, సాంబయ్య, కృపాకర్ రెడ్డి, రాజుతో పాటు పార్టీ ముఖ్య నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పకళా సంపద 'అద్భుతం'

**ఓరుగల్లు కోటలో స్విట్జర్లాండ్ పర్యాటకులు**



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** చారిత్రక ఓరుగల్లు కోటలోని కాకతీయుల శిల్పకళా వైభవం అద్భుతమని స్విట్జర్లాండ్ దేశానికి చెందిన పర్యాటకులు కొనియాడారు. శుక్రవారం వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన వీరు కోటలోని నల్లరాతి శిల్పాలను, శిథిలాలయాలను సందర్శించి అబ్బురపడ్డారు. పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ పర్యాటకులకు కాకతీయ రాజుల వీరగాథలను, నల్లరాతి శిల్పాల విశిష్టతను వివరించారు. కోటలోని ఒక్కో శిల్ప భంగిమను నిశితంగా పరిశీలించిన విదేశీయులు, ఆనాటి కళాకారుల ప్రతిభను చూసి ఆశ్చర్యపోయారు. ముఖ్యంగా ప్రసిద్ధ కళాతోరణాలు, స్వయంభూ దేవాలయంలోని చతుర్ముఖ లింగాన్ని తమ కెమెరాల్లో బంధించుకుంటూ కేరింతలు కొట్టారు. ఏకశిలా గుట్ట, ఖుష్ మహల్, రాతికోట ప్రాశస్త్యంతో పాటు కోటలోని బావుల చరిత్రను వారు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పర్యాటకులు మాట్లాడుతూ.. ఓరుగల్లు కోటలోని శిల్ప సంపద ప్రపంచస్థాయిలో ఎంతో గుర్తింపు పొందిందని, ఇక్కడి కళాఖండాలు భావితరాలకు ఎంతో అవసరమని ప్రశంసించారు. కాకతీయుల కళావైభవం తమ పర్యటనలో తీపి గుర్తుగా మిగిలిపోతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## ఇగ్నో నూతన ప్రవేశాల గడువు జనవరి 31

**ప్రారంభమైన జనవరి-2026 సెషన్ అడ్మిషన్లు**

**అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) జనవరి–2026 సెషన్‌కు సంబంధించిన వివిధ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని, ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ అధికారులు తెలిపారు. శుక్రవారం వరంగల్ లాల్ బహదూర్ కళాశాలలోని ఇగ్నో పరీక్ష కేంద్రాన్ని అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకటేశ్వర్లు సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన ఆయన, కేంద్రం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వరంగల్ స్టడీ సెంటర్‌లో డిమాండ్ ఉన్న పలు ఉపాధి ఆధారిత కోర్సులు అందుబాటులో ఉన్నాయని రీజనల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రాజు బోల్లా పేర్కొన్నారు. ముఖ్యంగా మాస్టర్స్ & పీజీ డిప్లొమా రూరల్ డెవలప్‌మెంట్, ఎంబీఏ (MBA), ఎంసీఏ (MCA), డిప్లొమా కోర్సులు న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, సర్టిఫికెట్ కోర్సులు: పౌల్ట్రీ ఫార్మింగ్, జియో ఇన్ఫర్మాటిక్స్ కోర్సులు అందుబాటులో ఉంటాయి. దేశంలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమ ఓపెన్ యూనివర్సిటీ కేటగిరీలో ఇగ్నో మొదటి స్థానంలో నిలిచిందని అధికారులు తెలిపారు. ఇక్కడ పూర్తి చేసిన కోర్సుల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు.అభ్యర్థులు www.ignou.ac.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరాల కోసం 98493 81085 నంబర్‌లో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణా డీ.హెచ్.రావు, ఇగ్నో స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ ఎస్.వీ.రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట సోమ్మల్లు పోరాటాలు అజరామరం

**◆ సీపీఐ రాష్ట్ర నాయకులు వెంకట్రాములు**



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** పేద ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ పుట్ట సోమ్మల్లు చేసిన పోరాటాలు చిరస్మరణీయమని సీపీఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు కొనియాడారు. వర్ధన్నపేట మండలం రామవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోమ్మల్లు స్మారక స్థూపాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి మునిగాల వేణు అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ.. వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన 'దున్నేవాడికే భూమి' పోరాటాల్లో సోమ్మల్లు ముందువరుసలో నిలిచారని గుర్తు చేశారు. 2000 ఆగస్టు 28న విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో జరిగిన 'చలో అసెంబ్లీ' ముట్టడిలో పోలీసుల కాల్పులకు సోమ్మల్లు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. తొడలోకి తూటా దిగి చావుబతుకుల మధ్య అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డారని, ఆ తర్వాత కూడా వెనకడుగు వేయకుండా ప్రజా ఉద్యమాల్లో కొనసాగారని కొనియాడారు. చిన్ననాడే ఎర్రజెండా పట్టిన ఆయన, 85 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు సిద్ధాంతానికే కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. స్థూప ఆవిష్కరణకు ముందు గ్రామంలో సోమ్మల్లు చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి 'జోహార్లు' అర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, గాజు యాకయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి రవి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బొట్ల శ్రీనివాస్, కక్ర రవీందర్ రెడ్డి, పుట్ట లెనిన్ సుజాత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

◆ చిట్యాల సీఐ డి.మల్లేష్

**వరంగల్ వాయిస్, చిట్యాల :** నేటి డిజిటల్ యుగంలో సాంకేతికతతో పాటు పొంచి ఉన్న సైబర్ ప్రమాదాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) డి.మల్లేష్ సూచించారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్/జూనియర్ గర్ల్స్ (పీఎం శ్రీ) గురుకుల పాఠశాలలో సైబర్ క్రైమ్, విద్య ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ పోలీస్ విభాగం నిర్వహిస్తున్న "FRAUD KA FULL STOP" ప్రచారంలో భాగంగా సీఐ విద్యార్థినులకు పలు కీలక సూచనలు చేశారు: ఆన్‌లైన్ మోసానికి గురైనా లేదా వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ముఖ్యంగా 'గోల్డెన్ అవర్' (మోసం జరిగిన వెంటనే) లో స్పందిస్తే త్వరితగతిన ఫలితం ఉంటుందని వివరించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, ఐడెంటిటీ థెఫ్ట్, సైబర్ స్టాకింగ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్ గేమింగ్ మరియు తెలియని వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. విద్యార్థినులు ఇతర వ్యాపకాలకు లోనుకాకుండా కేవలం చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సీఐ ఆకాంక్షించారు. క్రమశిక్షణతో కూడిన విద్యే భవిష్యత్తుకు పునాది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం సైబర్ నేరాలు లేని సమాజం కోసం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్సై ఈశ్వరయ్య, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, ఉపాధ్యాయులు శాంత శ్రీ, దివ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు మన్మోహన్ సింగ్ దిశానిర్దేశం



**వరంగల్ వాయిస్, పరకాల:** భారతదేశ మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం పరకాల పట్టణంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అందరి ప్రశంసలు అందుకున్న వ్యక్తి అని, తన ముందుచూపుతో దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు కాకుండా కాపాడిన మహనీయుడని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, నడికుడ సర్పంచ్ కుడ్ల మల్హార్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు ఒంటేరు శ్రావణ్ కుమార్, మార్క రఘుపతి గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు శ్రీనివాస్, గూడెల్లి సదన్ కుమార్, పాడి వివేక్ రెడ్డి, గడ్డం శివ, రమేష్, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, సమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ సూచించారు. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన నూతన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు శుక్రవారం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని వారు శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎస్సై వారితో మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. పత్తిపాకను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక ఉపసర్పంచ్ తుడుం రాజుతో పాటు వార్డు సభ్యులు కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, గజ్జి రాజు, పోతుగంటి ప్రమీల–సారయ్య, అంకేశ్వరపు సాయిలక్ష్మి–మొగిలి, తుడుం స్రవంతి–రాజు (బీఆర్ఎస్), గడ్డమీది హారతి–కర్ణాకర్, ఐరబోయిన స్వప్న–రాజు, కందకట్ల ప్రవీణ్ కుమార్, నాలికే వీరప్రతాప్ (కాంగ్రెస్) పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొడిశెట్టి గణేష్, చల్లా సమ్మిరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, పెండల కిరణ్, పొతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

• సర్పంచ్ దుబాసి నవీన్

**వరంగల్ వాయిస్, దామెర :** గ్రామస్తులందరూ సమష్టిగా కృషి చేస్తేనే ఆదర్శవంతమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా దమ్మన్నపేట సర్పంచ్ దుబాసి నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దమ్మన్నపేట నుంచి ల్యాదెళ్ల వెళ్లే ప్రధాన రహదారిలో ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ, రహదారి వెంట పొదలు పెరగడం వల్ల వాహనదారులు, బాటసారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఈ పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పంచాయతీ పాలకవర్గానికి సహకరించాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండవుల రాజు, మాజీ సర్పంచ్ భిక్షపతి,



మాజీ ప్యాక్స్ డైరెక్టర్ దుబాసి అనిల్, వార్డు మెంబర్లు అనిత నాగరాజు, బండి రాజు, పాండవుల తిరుపతి, పాండవుల శ్రీను, పాండవుల కరుణాకర్, పాండవుల కట్టమల్లు, ఎంబాడి ఇంద్రా రెడ్డి, నాయకులు తిగుళ్ల చిన్నకొమురయ్య, గాలి శివకోటి, పాండవుల రాజ్యం, దాసి శ్రవణ్ కుమార్, పాండవుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి 'వైకుంఠ రథం' అందజేత



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన వేముల నర్సింగరావు తన తండ్రి దివంగత వేముల జగ్గారావు జ్ఞాపకార్థం గ్రామానికి గొప్ప సామాజిక సేవను అందించారు. వల్లెంకుంట గ్రామ పంచాయతీకి ఆయన శుక్రవారం ఒక వైకుంఠ రథాన్ని (అంతిమ యాత్ర వాహనం) ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత నర్సింగరావు మాట్లాడుతూ.. తమ తండ్రి జ్ఞాపకం చిరస్థాయిగా నిలిచిపోవాలని, గ్రామస్తులకు అంతిమ సంస్కారాల సమయంలో ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ రథాన్ని బహుకరించినట్లు తెలిపారు. ఈ వైకుంఠ రథం పూర్తి నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీకి అప్పగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామ అవసరాలను గుర్తించి లక్షలాది రూపాయల విలువైన రథాన్ని అందజేసిన వేముల జగ్గారావు కుటుంబ సభ్యులను గ్రామ పంచాయతీ పాలక వర్గం మరియు గ్రామ ప్రజలు ఘనంగా అభినందించారు. వారి సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కటకం స్వప్న నరేష్, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నాగుర్ల

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నరసక్కపల్లి గ్రామంలో నిర్వహించిన శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ



విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన నాగూర్ల విక్రమ్ – హాసిని దంపతుల కుమార్తె నామకరణం, అలాగే వారి కుమారుడు హవీషిత్‌కు ధోవతి కట్టించే కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు విచ్చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు చిన్నారులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల వెంకటేశ్వర్లు వెంట రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికేల కిషన్ రావు, నాగూర్ల సంతోష్, కోడపాక ఐలయ్య, లోనే సతీష్, సూరావు శివరావు, ముర్తాల దేవేందర్, రాకేష్, ప్రభు, భాస్కర్, వరికేల రాజు, సూరావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ



**వరంగల్ వాయిస్, దామెర :** పశుసంవర్ధక శాఖ, దామెర పశువైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం దమ్మన్నపేట గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు త్రాగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దుబాసి నవీన్ ముఖ్య అతిథిగా హాజరై, జీవాలకు మందులు వేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గొర్రె కాపరులు కాలానుగుణంగా ప్రభుత్వం అందించే ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవాలలో అంతర్గత పరాన్నజీవుల (నట్టల) వల్ల కలిగే రోగాలను నివారించడానికి ఈ మందులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నట్టల నివారణ మందులు త్రాగించడం వల్ల జీవాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, వాటి ఎదుగుదల వేగంగా ఉంటుందని రైతులకు వివరించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 360 గొర్రెలు, మేకలకు పశువైద్య సిబ్బంది నట్టల నివారణ మందులను త్రాగించారు. రాబోయే కాలంలో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గొర్రె కాపరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దామెర వీఎల్ఓ లక్ష్మణ్, గ్రామ ఉపసర్పంచ్ పాండవుల రాజు, వార్డు సభ్యులు, గొర్రె కాపరులు గడల కట్టయ్య, గడల కొమరయ్య, పశువైద్య శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్,మహాదేవపూర్:** మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని, అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'సైబర్ అవగాహన సదస్సు' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు గమనించాల్సిన ముఖ్య విషయాలను వివరించారు. వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. వాట్సాప్‌లో వచ్చే గుర్తు తెలియని ఏపీకే ఫైళ్లను డౌన్లోడ్ చేస్తే ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంది. బ్యాంక్ అధికారులు ఎప్పుడూ ఫోన్ చేసి ఓటీపీ, పిన్ నంబర్లు, బ్యాంక్ వివరాలు అడగరని, వాటిని ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. లాటరీలు తగిలాయని లేదా కేవైసీ అప్డేట్ చేయాలని వచ్చే నకిలీ కాల్స్ నమ్మవద్దని కోరారు. బాధితులు వెంటనే 1930కు కాల్ చేయాలి ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్మును వెనక్కి రప్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శశాంక్, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డోర్నకల్ అభివృద్ధిని పాలకులు విస్మరిస్తున్నారు

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** గత పాలకులు, ప్రస్తుత పాలకులు డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ విమర్శించారు. శుక్రవారం ఆయన డోర్నకల్ పట్టణ కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు పట్టణంలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని ముత్యాలమ్మ గుడి నుండి బైపాస్ రోడ్డు వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల్లో భాగంగా, గుడి గోడను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని నేతలు ఫిర్యాదు చేశారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఆ ప్రయత్నాన్ని విరమింపజేయాలని కోరారు. డోర్నకల్ ప్రజల చిరకాల కోరికైన తిరుపతి పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలును డోర్నకల్ జంక్షన్‌లో నిలిపేలా (స్టాపేజ్) కేంద్ర రైల్వే శాఖతో చర్చించి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యం వల్ల డోర్నకల్ మండల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో బీజేపీకి అధికారం అందిస్తే ఇక్కడి పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మీ నారాయణ వ్యాస్, ప్రభాస్ నాయక్, మండల అధ్యక్షుడు గణేష్ నాయక్, మదన్ నాయక్, గడ్డం అశోక్, పట్టణ అధ్యక్షుడు దేవా, మాజీ మండల అధ్యక్షుడు బాసాని నాగేష్, ముస్లిం మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్కే రెహమాన్, సునీల్ పాట్నీ, సత్యనారాయణ, హన్మంత్, జయరాజ్, సుమంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన అంబాల రాజు



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామంలో శుక్రవారం హేమంత్, మౌనికల నిశ్చితార్థ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. జమ్మికుంట మండలం శాయంపేట మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత-భద్రయ్య దంపతుల కుమారుడు హేమంత్ వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకకు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు-స్వప్న దంపతులు ప్రత్యేకంగా హాజరయ్యారు. నూతన వధూవరులను పూలమాలలతో అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరు కుటుంబాల బంధుమిత్రులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాదె ఇన్నయ్య అరెస్ట్ అప్రజాస్వామికం

## • జేఏసీ నేత కొమురయ్య



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గాదె ఇన్నయ్యను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఆయనను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దామరకొండ కొమురయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గాదె ఇన్నయ్య నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడని, రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతున్నారని కొమురయ్య కొనియాడారు. జఫర్‌గఢ్ మండలంలో అనాథ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి, తల్లిదండ్రులు లేని పిల్లలకు తండ్రిగా, గురువుగా సేవ చేస్తున్న వ్యక్తిని హాస్టల్‌లో ఉండగా అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో, టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంలో ఇన్నయ్య కీలక పాత్ర పోషించారని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే నాయకులను ఇబ్బందులకు గురిచేయడం తగదని, ఇన్నయ్యను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమకారులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఎర్ర తిరుపతిరెడ్డి, దళిత బహుజన జిల్లా నాయకులు మారెపల్లి క్రాంతి, గుండారపు మహేందర్ రెడ్డి, రాజయ్య, పొడిశెట్టి గణేష్, ముంజాల నాగరాజ్, కుమార్ రాజు, రవీందర్, రైతు శ్రీను, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజపేయి శత జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, గూడెప్పాడ్ :** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గూడెప్పాడ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 'సుపరిపాలన దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు కాడాబోయిన సునీల్ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి వాజపేయి చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన హయాంలో జరిగిన సంస్కరణలే నేటి సుపరిపాలనకు పునాదులని కొనియాడారు. గ్రామంలోని పార్టీ శ్రేణులకు, ప్రజలకు సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడెప్పాడ్ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యుడు బలభద్ర దినేష్, పార్టీ కార్యకర్తలు ఊకంటి శ్రీనివాస్ రెడ్డి, కందకట్ల దిలీప్, పరికి దేవేంద్ర స్వామి, బలభద్ర సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హనుమకొండ 54వ డివిజన్ పోచమ్మకుంట ప్రాంతంలో విశ్వబ్రాహ్మణ, సగర (ఉప్పర) కుల సంఘాల కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన భూ కేటాయింపు పత్రాలను ఆయన ఆయా సంఘాల పెద్దలకు అందజేశారు. అంతకుముందు కేటాయించిన స్థలాలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. స్థానిక పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి పూర్తి అండగా ఉంటామని, డివిజన్ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే నిధుల నుండి రూ.15 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, సగర కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలోనే అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- 60వ డివిజన్‌లో రూ. 65 లక్షల పనులకు శంకుస్థాపన
- జనవరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో అత్యవసరమైన చోట ఏబీసీ కేటగిరీల కింద నిధులు మంజూరు చేస్తూ తొలి ప్రాధాన్యతగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం 60వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, వాజ్‌పాల్ కాలనీల్లో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య అంశాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలోనే 60 డివిజన్లకు సుమారు రూ.5 కోట్ల పైచిలుకు నిధులు కేటాయించామని, గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్లకు కనీసం రూ.50 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. వరంగల్ నగరానికి తలమానికంగా నిలిచే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వచ్చే నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కాజీపేట ఆర్వోబీ పనులను మేడరం జాతర నాటికి పూర్తి చేసి ప్రజా రవాణాకు అందుబాటులోకి తెచ్చేలా రైల్వే అధికారులతో చర్చిస్తున్నామని, మామునూరు విమానాశ్రయ భూ కేటాయింపు ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుందని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల్లో అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వాజ్‌పాల్ కాలనీలోని అంతర్గత రోడ్లను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. కేయూసీ ఎంప్లాయ్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం, నాయకులు సమ్మయ్య, శ్రీనివాస్, యుగేందర్, సంబంధిత అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిరాశపర్చిన వృషభ

భాషల హద్దులు దాటి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న అరుదైన నటుల్లో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ఒకరు. సహజమైన నటన, సింపుల్ బాడీ లాంగ్వేజ్, పాత్రలో పూర్తిగా లీనమయ్యే తీరు ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ మోహన్‌లాల్‌కు విశేషమైన అభిమాన వర్గం ఉంది. ఆయన సినిమా అంటే తప్పకుండా కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉండటంతో, ఆయన నుంచి వచ్చే ప్రతి చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ నేపథ్యంలో క్రిస్మస్ కానుకగా విడుదలైన మోహన్‌లాల్ తాజా చిత్రం 'వృషభ' పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదలకు ముందు విడుదలైన టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన లభించడంతో పాటు, మోహన్‌లాల్‌ను పవర్‌ఫుల్ పాత్రలో చూపిస్తున్నారన్న ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది. నందకిషోర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రాగిణి ద్వివేది కీలక పాత్రలో నటించగా, సమర్జిత్ లంకేష్, నయన్ సారిక మరో జంటగా కనిపించారు. అజయ్, వినయ్ వర్మ, భద్రం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. డిసెంబర్ 25న మలయాళం, తెలుగులో ఒకేసారి ఈ సినిమాను విడుదల చేశారు.అయితే థియేటర్లలో అడుగుపెట్టిన తర్వాత 'వృషభ' పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో పాటు, తొలి రోజు వసూళ్లు ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేశాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'వృషభ' మొదటి రోజు నెట్ కలెక్షన్లు కేవలం రూ.70 లక్షలకే పరిమితమయ్యాయి. ఇది మోహన్‌లాల్ కెరీర్‌లోనే అత్యల్ప ఓపెనింగ్స్‌లో ఒకటిగా నిలవడం గమనార్హం. మొదటి రోజు నుంచే సినిమాపై నెగటివ్ టాక్ రావడం వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపింది. కథ, కథనంలో బలహీనతలు ఉన్నాయన్న అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వ్యక్తమవుతుండటంతో, వీకెండ్‌లో సినిమా పుంజుకుంటుందా అనే సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. స్టార్ పవర్ మాత్రమే సరిపోదని, కంటెంట్ బలంగా లేకపోతే ప్రేక్షకులు ఆదరించరన్న వాస్తవాన్ని 'వృషభ' మరోసారి రుజువు చేసిందని చెప్పవచ్చు.








## కలెక్షన్లలోనూ ఛాంపియన్

యంగ్ హీరో రోషన్ నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా 25న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ భారీగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది.



## దండోరాను ఆదరించండి


□ ప్రేక్షకులకు నటుడు శివాజీ వినతి

'దండోరా'ను ఆదరించిన ప్రేక్షకులకు చిత్రబృందం ధన్యవాదాలు తెలిపింది. థియేటర్‌లో ఆడియన్స్ స్పందన చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చాయని దర్శకుడు మురళీకాంత్ అన్నారు. పల్లె కథగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దండోరా' పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా చిత్రబృందం సక్సెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ.. 'కొన్ని తరాలకు ఒకసారి ఇలాంటి సినిమా వస్తుంది. రెండురోజుల ముందు ప్రీమియర్స్ పడిన్లటైతే కలెక్షన్లు వేరేలా ఉండేవి. సెన్సార్ వల్ల విడుదల ఆలస్యమైంది. 'దండోరా' గురించి 2026 మొత్తం కూడా మాట్లాడుకుంటారు. విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నన్ని రోజులు నేను నిద్రపోయింది కేవలం రెండు గంటలే. ఎందుకంటే ముఖం ఉబ్బుగా ఉండాలని నిద్ర మానుకున్నాను. సినిమా మొత్తం నిద్రముఖంలానే ఉంటుంది. నా పాత్రకు నేను అలా కనిపించకపోతే డైరెక్టర్ దెబ్బతింటాడు. నిద్రమానుకోమని డైరెక్టర్ నాకు చెప్పలేదు.. కానీ, నేనే అలా చేశా. సినిమా కోసం ప్రతి ఆర్టిస్టూ ప్రాణం పెడతారు. అలా చేసిన సినిమానే 'దండోరా'. దయచేసి నా వ్యక్తిగత విషయాల వైపు వెళ్లకండి. నేను వాటి గురించి విడిగా చూసుకుంటాను. వాటివైపు వెళ్లకుండా ఈ సినిమాను ప్రమోట్ చేయండి. లేదంటే ఆ నింద నేను మోయాల్సి వస్తుంది. ఈ సినిమా గురించి మాత్రమే మాట్లాడండి. కావాలంటే నేను థియేటర్‌కు వస్తాను. ఏం మాట్లాడాలన్నా నేను థియేటర్‌లో మాట్లాడతాను. మంచి సినిమాను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆర్టిస్టుకు ఉంటుంది' అని అన్నారు. థియేటర్‌కు వచ్చి సినిమా చూసి అభిప్రాయాన్ని తెలపాలన్నారు.

## ధురంధర్ కలెక్షన్ల దూకుడు

**వెయ్యికోట్ల క్లబ్‌లో చేరిన మూవీ**

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.



# హోటల్ అశోక వసంతోత్సవాలు

- ఆతిథ్య రంగంలో 40 ఏళ్ల విశిష్ట సేవలు
- ఈనెల 31 వరకు 10 శాతం డిస్కౌంట్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ట్రైసిటీ నడిబొడ్డున ఉన్న హోటల్ అశోకా ఇప్పుడు 40 ఏళ్ల వసంతోత్సవాలు జరుపుకుంటోంది. ఓరుగల్లు సంస్కృతి సంప్రదాయాలతో అతిథి సేవలో హోటల్ అశోకా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. దేశాధినేతలు, ప్రధానులు, పలువురు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక మంది ఈ హోటల్‌లో ఆతిథ్యం పొందినట్లు అశోకా యాజమాన్యం పేర్కొంది. పరిశుభ్రతే పరమావదిగా, రుచి శుచికరమైన భోజనం, విలాసవంతమైన గదులకు చిరునామా హోటల్ అశోకా అని వెల్లడించారు. ఓరుగల్లు ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు, ఆలయాలు దర్శించుకోవాలంటే.. హనుమకొండకు రావాల్సిందేనని.. హోటల్ అశోకా ఆతిథ్యం పొందాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 16 నుంచి 31 వ తేదీ వరకు రూమ్ బుకింగ్, ఫుడ్, లిక్కర్ పై 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.







# ఘనంగా దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

## హాజరైన ఐజేయూ, టీయూడబ్ల్యూజే నాయకులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ హంటర్ రోడ్ శ్రీసాయి నగర్ కాలనీలోని పీఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు టీయూడబ్ల్యూజే, ఐజేయూ వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు, జర్నలిస్టులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు దుర్గాప్రసాద్ కు పూలబొకేలు అందించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వేణుమాధవ్, కంకనాల సంతోష్, సంగోజు రవి, తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్, రెండు జిల్లాల నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి, కోదాటి గోపి, మహేష్, పి.విష్ణువర్ధన్, నయీం, జన్ను స్వామి, బుదారపు శ్రీనివాస్, భాస్కర్, రాజేంద్ర ప్రసాద్, సతీష్, జనార్ధన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# భార్య గొంతు కోసిన భర్త

## తీవ్రంగా గాయపడిన అనూష ఎంజీఎంలో చికిత్స

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలో భార్య గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ సంతోష్ కథనం ప్రకారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంద రవి అతని భార్య అనుష మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం భార్య అనుషతో గొడవపడిన రవి కోపోద్రిక్తుడై కత్తితో భార్య గొంతు కోస్తుండగా అడ్డు పడడంతో పొట్ట చేతి భాగాల్లో తీవ్రంగా గాయపరిచాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అనూషను చూసిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. అనుష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కత్తితో దాడికి పాల్పడిన రవిని అరెస్టు చేసి దాడికి ఉపయోగించిన కత్తిని, రక్తం మరకలు కలిగిన బనియన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. రవిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. కేసు విచారణలో ఎస్సై తిరుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 28న శ్రీనివాస కళ్యాణం

## అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సూత్రపు అభిషేక్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ, అన్నమయ్య సాహితీ కళా వికాస పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 28న శ్రీనివాస కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు సూత్రపు అభిషేక్ వెల్లడించారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో అభిషేక్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నమయ్య జయంతి తదితర కార్యక్రమాలు చేస్తూ కళా సేవ చేస్తున్నామన్నారు . దాంట్లో భాగంగా ఆధ్యాత్మిక పునరుద్ధరణ వరంగల్ లో జరగాలని భావిస్తూ ప్రతి ఏటా శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈనెల 28న ములుగు క్రాస్ రోడ్ లో గల వెంకటేశ్వర గార్డెన్స్ వేదికగా ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరుపనున్నట్లు తెలిపారు. నగరానికి చెందిన పుర ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, కళాకారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ సభ్యులు ఆధ్యాత్మికవేత్తలు జగదీష్, చరణ్ ఆచార్యులు, వంశీ ఆచార్యులు, వంశీ, రామకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి 101 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలసముద్రంలోని కాకతీయ వ్యవసాయ దారుల క్రయ విక్రయ కూరగాయల మార్కెట్ లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి అరటిపండ్లను మార్కెట్ లోని మహిళలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి అనేక అడ్డంకులు, సవాళ్లు, ముళ్లతో నిండిన రాజకీయ ప్రయాణాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ దేశ చరిత్రలో తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా నిలిచిన అసాధారణ నాయకుడు అని కొనియాడారు. పార్లమెంటులో ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోతే వెంటనే రాజీనామా చేసిన గొప్ప దార్శనికుడన్నారు. అదేవిధముగా మూడు సార్లు ప్రధానమంత్రిగా చేసిన మొదటి ప్రతిపక్ష నేత అన్నరు. ఐక్యరాజ్యసమితిలో తన వాగ్ధాటితో పాకిస్తాన్ పై నిప్పులు చెరిగిన గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు మిద్దెల బాబు, రావుల సుదర్శన్, బింగి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సభ్యులు గండి స్వామి, గట్టు రాజమౌళి, చింతల రఘుపతి, కృష్ణ, సదానందం, చికెన్ రవితో పాటు 300 మంది మార్కెట్ సభ్యులు పాల్గొన్నారు.




# రేపు, ఎల్లుండి ఫార్మసీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**వరంగల్ వాయిస్, కేయూ :** హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో డిసెంబర్ 27, 28 తేదీల్లో నిర్వహించనున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ముగింపు సమావేశలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్టు ఆర్గనైజింగ్ కమిటీ గౌరవ చైర్మన్ ఆచార్య వి.మల్లారెడ్డి, చైర్మన్ ఆచార్య వి.కిషన్, కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి, ప్రవాస భారతీయుడు కన్వీనర్ డాక్టర్ సాంబా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యక్షురాలు ఆచార్య జె.కృష్ణవేణి, డీన్, కన్వీనర్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎన్. ప్రసాద్, వైస్ చైర్మన్ ఆచార్య వై.నరసింహా రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులు డాక్టర్ షాయేద, డాక్టర్ స్వరూప రాణి ఒక ప్రకటనలో తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com